క్లుప్తంగా

కార్పొరేషన్ ఏర్పాటుచేయాలి



పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: దూదేకులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, నామినేటెడ్ పదవులు ఇవ్వాలని మైనార్టీ ముస్లిం నూర్ బాషా, దూదేకుల వృత్తి సంక్షేమ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీతో పాటు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌లను మర్యాద పూర్వకంగా కలిసి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు పలు సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. వినతి అందించిన వారిలో రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సిద్దాసాహెబ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ.సుసాన్ అలీ పాల్గొన్నారు.

నేటి నుంచి క్రీడాపోటీలు

తిరుమలాయపాలెం: సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు సోమవారం నుంచి మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం 7 గంటలకు ప్రారంభమవుతాయని గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ క్రీడలకు క్రీడాకారులతో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

వితరణ



నగదు అందజేస్తున్న రాయల నాగేశ్వరరావు

కూసుమంచి: ఈనెల 11న జీళ్లచెరువు వద్ద హైవేపై జరిగిన రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ధర్మాతండాకు చెందిన జర్పుల సింధూ వైద్య ఖర్చుల నిమిత్తం టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు రూ.50 వేలు సాయం అందించారు. ఈ మేరకు ఆదివారం నగదును తండా పెద్దలకు అందజేశారు. సింధూ త్వరగా కోలుకొని తిరిగి రావాలని ఆకాంక్షించారు.

‘ఉపాధి’ వేతనం పెంచాలి

తిరుమలాయపాలెం: ఉపాధి కూలీలకు రోజుకి రూ.600 వేతనం చెల్లించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శివలింగం, బందెల వెంకయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించారు. మండుతున్న ఎండలతో కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కనీస వేతనాలు కూడా రావడం లేదని, పని ప్రదేశాల్లో సౌకర్యాలు కూడా కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాలో ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కస్టడీ
వినోద	విరూపాక్ష
సాయిరాం	రామబాణం
ఆదిత్య	ఉగ్రం
శ్రీనివాస	కేరళ స్టోరీ
సుందర్	కథ వెనుక కథ

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	20	బచ్చలికూర	2
వంకాయ	22		10
బెండకాయ	20	పాలకూర	3
పచ్చిమిర్చి	50		10
కాకర	50	చుక్కకూర	2
సొరకాయ	16		10
బీర	46	తోటకూర	2
దొండ	24		10
పొట్లకాయ	40	గోంగూర	2
చిక్కుడు	70		10
గోరుచిక్కుడు	40	మెంతికూర	5
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	25	కొత్తిమీర	1
ఆలుగడ్డ	22		15
చామగడ్డ	36	పుదీన	1
క్యారెట్	50		15
క్యాప్సికం	56	-ఖమ్మం వ్యవసాయం	

మరమ్మతులతోనే సరి!

అధ్వానంగా మధురానగర్- కొత్తగూడెం రోడ్డు

- పెద్ద పెద్ద గుంతలతో తరచు ప్రమాదాలు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు



గుంతల్లో నిలిచిన నీరు



తారు కొట్టుకుపోయిన మధురానగర్ - కొత్తగూడెం రోడ్డు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 14, 15 డివిజన్ల పరిధిలో ప్రధాన లింక్‌రోడ్డుగా ఉన్న మధురానగర్ నుంచి కొత్తగూడెం చెరుకూరి మామిడితోట రోడ్డు అధ్వానంగా మారింది. ప్రయాణికులు రాకపోకలు సాగించాలంటే నరకయాతన పడుతున్నారు. నిత్యం ఈ రోడ్డులో రెండు డివిజన్ల ప్రజలే కాకుండా కొణిజర్ల, చింతకాని మండలాల్లోని గ్రామాలకు వెళ్లేవారు ప్రయాణం సాగిస్తుంటారు. ఏడేళ్ల క్రితం టీఆర్ఎస్ ప్లీనరీ సందర్భంగా లక్షలాది రూపాయలతో రోడ్డు నిర్మాణం చేశారు. ఆ తర్వాత కాలంలో గుంతలు పడుతుంటే తాత్కాలిక మరమ్మతులతో కాలం వెళ్లదీస్తుండడంతో వాహనదారుల ఇక్కట్లు తీరడం లేదు.

రాత్రి ప్రయాణం భయానకం..

రానురాను ఆ రోడ్డు పెద్ద పెద్ద గుంతలుపడడంతో వాహనదారులు పగటిపూట రాకపోకలు సాగించాలంటేనే నానా ఇబ్బందులు పడుతుంటారు. అలాంటిది రాత్రి సమయంలో ప్రయాణం ఎంత నరకంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. మంత్రి చొరవ తీసుకుని రోడ్డు అభివృద్ధికి నిధులు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు. కొన్ని మాసాలు క్రితం సుమారు రెండు కిలోమీటర్ల వరకు తాత్కాలిక మరమ్మతులు కింద సిమెంట్ కాంక్రీటును అడ్డదిడ్డంగా నింపారు. దీంతో ఆయా ప్రాంతాల్లో గుంతలు పూడ్చారా.. లేక ఇంకా ప్రమాదాలను కొనితెచ్చారా అన్న చందాన మారింది. ప్రయాణికుల బాధలను దృష్టిలో ఉంచుకొని వేసవిలోనే తారు రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపాలని పలువురు కోరుతున్నారు.

మంత్రి దృష్టికి తీసుకెళ్లాం..



రెండు డివిజన్ల మధ్య వారధిగా ఉన్న మధురానగర్ - కొత్తగూడెం బీటీ రోడ్డు గుంతలు పడిన విషయం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లాం. వాడ వాడ పువ్వాడ కార్యక్రమంలో ప్రధాన సమస్యగా ఉందనడంతో.. నిధులు మంజూరు చేస్తామని చెప్పారు.

– కూరాకుల వలరాజు, కార్పొరేటర్, 14వ డివిజన్

రాకపోకలకు ఇబ్బందిగా ఉంది..



పేరుకే తారు రోడ్డుగా ఉన్నట్లుగా ఉంది. పెద్ద పెద్ద గుంతలు పడి వాహనాలు రాకపోకలు సాగించాలంటే ఎప్పుడు ఏ గుంత వస్తుందోనని ఇబ్బందిగా వెళ్లాల్సి వస్తోంది. అధికారులు మా బాధలను గుర్తించి గుంతలు పుడ్చడమో లేదంటే శాశ్వత పరిష్కారమో చూపాలి.

– సుల్తాన్, కొత్తగూడెం వాసి

గతంలో పలు ప్రమాదాలు..



చెరుకూరి మామిడి తోట రోడ్డులో రాకపోకలు సాగించడం ప్రయాసగా ఉంది. గుంతలు పడిన చోట సిమెంట్ కాంక్రీట్‌తో నింపడంతో రాత్రి వేళ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి మరిన్ని ప్రమాదాలు జరగకముందే శాశ్వత మరమ్మతులు చేపట్టాలి.

– వడ్డేపుడి మల్లేష్, కొత్తగూడెం

కర్ణాటక ప్రజలది నిర్ణయాత్మక తీర్పు



మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

ఖమ్మంమయూరిసెంటర్: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని రాష్ట్ర ప్రజలు నిర్ణయాత్మకంగా తిరస్కరించారని, బీజేపీ ప్రభుత్వం పాల్పడిన దారుణమైన అవినీతి, అసమర్థపాలన తాలుకూ ఫలితం ఈ ఓటమి అని సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం నాయకులు వై.విక్రమ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రధాని మోదీ నేతృత్వంలో సాగిన తీవ్రమైన మత ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారని ఈ తీర్పు రుజువు చేసిందన్నారు. ప్రభుత్వంపై తీవ్రంగా ఉన్న వ్యతిరేకత కాంగ్రెస్‌కు బాగా కలిసి రాగా, అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించిందన్నారు. రాబోయే కాలంలో ఖమ్మం నియోజకవర్గంలో పలు ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, నాయకులు యర్రా శ్రీనివాసురావు, దొంగల తిరుపతిరావు, నవీన్ రెడ్డి, జావేద్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న అఫ్జల్‌హసన్

ఖమ్మం సహకారనగర్: టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్ జన్మదిన వేడుకలను జిల్లా టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో నగరంలోని అన్నం సేవా ఫౌండేషన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అఫ్జల్‌హసన్, ఆర్‌వీఎస్ సాగర్‌లు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఫౌండేషన్‌లోని వృద్ధులు, మానసిక రోగులకు అన్నదానం చేసి, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నందగిరి శ్రీను, రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్.ప్రసాద్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ. మజీద్, ట్రెజరర్ పవన్, నాయకులు నాగుల్ మీరా, వై.శ్రీనివాసరావు, స్వప్న, శాబాసు జ్యోతి, ఝాన్సీ,సరోజిని, నగేష్, యూసుఫ్ అహ్మద్, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు నగరంలో మంత్రి పర్యటన

ఖమ్మంమయూరిసెంటర్: రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సోమవారంనగరంలో పర్యటించనున్నారు. ఖమ్మంలో గట్టయ్యసెంటర్ మున్సిపల్ కార్పొరేషన్ భవనం వద్ద వాడవాడ పువ్వాడ కార్యక్రమంలో పాల్గొననున్నారు. మున్సిపల్ ఆధ్వర్యంలో సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించనున్న సీఎం కప్ టోర్నమెంట్‌ను మంత్రి ప్రారంభించనున్నారు. పలు డివిజన్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజీలను ప్రారంభించనున్నారు.

జాబ్‌మేళా పోస్టర్ల ఆవిష్కరణ

ఖమ్మంరూరల్: మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల29న ఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పోస్టర్లను ఆదివారం మండలంలోని నాయుడుపేటలో గల ఫంక్షన్‌హాల్‌లో ఏ.అశోక్‌నాయక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూదగాని ఉపేందర్, వెంకటేష్, రమేష్ మహేష్, సత్య ప్రభాస్ పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

అర్చనకు అభినందన..



చిన్నారిని అభినందిస్తున్న మంత్రి

ఖమ్మంమయూరిసెంటర్: శ్రీనగర్ కాలనీకి చెందిన ముంజలా అర్చన శాస్త్రీయ, జానపద నృత్యాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి అవార్డ్స్, రికార్డ్స్, మెడల్స్ సాంధించడంతో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. జానపద నృత్యంలో రవీంద్రనాథ్ ఠాగూర్ కళా విభూషణ అవార్డు, భరత నాట్యంలో ఇండియా బుక్ ఆఫ్ రికార్డు, తెలంగాణ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు, ఒకే ఏడాది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 152 శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు చేసి ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు లిటిల్ ఛాంప్ 2023ని సాధించింది. ఈ మేరకు అర్చనను సన్మానించారు. ఈ కార్యకమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ ప్రచార కార్యదర్శి షేక్ షకీన, ఏసీపీ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



గణేష్‌ను పరామర్శిస్తున్న నాయకులు

ఖమ్మం సహకారనగర్: బ్రెయిన్‌లో బ్లడ్ క్లాట్ అయి వారం రోజులుగా నగరంలోని ఒక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వీడియో జర్నలిస్టు గణేష్‌ను టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) నాయకులు ఆదివారం పరామర్శించి కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు మాట్లాడి యూనియన్ తరుపున గణేష్ సతీమణికి రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్‌రెడ్డి, టెంజు జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీకాంత్, నాయకులు జానిపాషా, రాఘవ తదితరులున్నారు.

కాంగ్రెస్ నాయకుల సంబురాలు

ఖమ్మం మామిళ్లగూడెం: కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధించడంపై ఖమ్మంలోని 25వ డివిజన్‌లో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు దాసరి పూర్ణ, కార్యదర్శి రాధాకృష్ణ, నాయకులు కాజా, వడ్డెబోయిన రామేశ్వర్, కృష్ణమూర్తి, చంద్రం, కనకరాజు, శ్రీను, మునెమ్మ, మంగమ్మ, ప్రవీణ్, పర్వీన్, సాయి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా హనుమాన్ జయంతి

హనుమాన్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు అన్నదానం నిర్వహించారు. – సాక్షినెట్‌వర్క్



ఖమ్మంగాంధీచౌక్: శ్రీ బాలాంజనేయ స్వామి దేవస్థానంలో పూజలు చేస్తున్న భక్తులు



నేలకొండపల్లిలో..



కూసుమంచిలో..

‘దేశ్‌కానేత కేసీఆర్’ చిత్రీకరణ ప్రారంభం



క్లాప్ కొడుతున్న మంత్రి పువ్వాడ

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణ ఉద్యమ నేత ‘దేశ్ కా నేత కేసీఆర్’ టైటిల్‌తో డాక్యుమెంటరీ ఫిలిం ముహూర్తపు షాట్‌ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో క్లాప్ కొట్టి చిత్రీకరణను ప్రారంభించారు. దేశ రాజకీయాల్లో కేసీఆర్ పాత్ర ఎలా ఉండబోతుందని, దేశ వ్యాప్తంగా తెలంగాణ సంక్షేమ పథకాలను ఏ విధంగా అమలు జరపవచ్చు అనే కథాంశంతో జిల్లాకు చెందిన జానీ పాషా రూపొందిస్తున్న చిత్రం ఘన విజయం సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, చిత్రదర్శక, నిర్మాత జానీపాషా, బీఆర్ఎస్ ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ తాజుద్దీన్, ప్రచార కార్యదర్శి షేక్ షకీన, సీనియర్ నటులు లాల్ జాన్‌పాషా, కోటయ్య, మంత్రిప్రగడ శ్రీనివాసరావు, యలమందల ప్రభాకర్, తాజుద్దీన్, చిత్ర నటీనటులు జ్యోతి, రేష్మా, పద్మ, మౌలానా, బాబా, శారద, దుర్గ, పాషా, పునీత్ చౌదరి, భవ్య శ్రీ, తదితరులు ఉన్నారు.

కృష్ణవేణి ర్యాంకర్‌కు అభినందన..

ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో కృష్ణవేణి కళాశాలకు చెందిన విద్యార్థి పరికపల్లి రాజేష్ ఎంపీసీలో 994 మార్కులు సాధించినందుకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అభినందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజేష్ ఈ మార్కులు సాధించినందుకు అభినందించి భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదిగే విధంగా ఉండాలని ఆశిస్తూ కుమారుడి ఉన్నత చదువులు చదివే విధంగా కృషి చేసుతన్నందుకు మంత్రి అభినందించారు. ఈ మేరకు యాజమాన్యం యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మాచవరపు కోటేశ్వరరావు, గొల్లపూడి జగదీశ్‌లను అభినందిస్తూ ఉపాధ్యాయుల కృషికి తగిన ఫలితం సాధించినందుకు అభినందించారు.

ఉన్నత స్థానాలకు చేరుకోవాలి



అఖిల్‌ను సన్మానిస్తున్న కమల్‌రాజ్

ఖమ్మం సహకారనగర్: పిల్లి అఖిల్ భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. లింగాల కమల్‌రాజ్ స్వగ్రామమైన కోష్టాలకు చెందిన పిల్లి అఖిల్ అస్సాంలో జరిగిన నేషనల్ నార్త్ ఈస్ట్ రెగెట్ సెయిలింగ్ పోటీలకు గోల్డ్‌మెడల్ సాధించి జూనియర్ ఒలంపిక్‌కు ఎంపికకావడంపై జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. గ్రామస్థాయి నుంచి ఇంటర్నేషనల్ స్థాయికి ఎదగటం అభినందనీయమన్నారు. ఈ మేరకు హాజరైన పే బ్యాక్ సొసైటీ వారు అఖిల్‌కు రూ.17 వేలు ఆర్థిక సాయం అందించారు. గ్రామస్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడమే లక్ష్యం



ఖమ్మంరూరల్: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి

ఖమ్మంరూరల్: మండలంలోని కొండాపురంలో డీసీఎంఎస్ ధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపీపీ బెల్లం ఉమ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభం..

కూసుమంచి: మండల కేంద్రంలో లోఓల్టేజీ సమస్యతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతుండగా సమస్య పరిష్కారించాలని ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డిని కలిసి విన్నవించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో విద్యుత్ అధికారులు సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేకమైన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయగా అట్టి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ట్రాన్స్‌కో ఏడీఈ కోక్యా నాయక్, ఏఈ గ్రేస్ సృజన పాల్గొన్నారు.

ఇంటర్ స్టేట్‌ఫస్ట్ ర్యాంకర్‌కు సన్మానం

తిరుమలాయపాలెం: ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో రాష్ట్రస్థాయిలో ఫస్ట్ ర్యాంకు సాధించిన మండలంలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన పరికపల్లి సైదులు కుమారుడు పరికపల్లి రాజేష్‌ను పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి సోమవారం ఖమ్మంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటుబ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్న పార్టీలు



ర్యాలీని ప్రారంభిస్తున్న సత్యనారాయణ

ఖమ్మం మామిళ్లగూడెం: కాంగ్రెస్, బీఆర్ఎస్ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కరీంనగర్‌లో నిర్వహిస్తున్న హిందూ ఏక్తా యాత్ర కార్యక్రమానికి ఆదివారం ఖమ్మం నుంచి వెళ్లారు. జిల్లా కార్యాలయం నుంచి ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంరాథోడ్, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, కోటేశ్వరరావు, బీపీనాయక్, ప్రవీణ్, అల్లిక అంజయ్య, నాగేశ్వరరావు, డీకొండ శ్యామ్, సుజాత పాల్గొన్నారు.

మినీ స్టేడియానికి నిధులు కేటాయించాలి



మాట్లాడుతున్న బషీరుద్దీన్

నేలకొండపల్లి: చెరువుమాదారంలోని మినీ స్టేడియం అభివృద్ధికి నిధులు కేటాయించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ డిమాండ్ చేశారు. మండలంలోని మోటాపురంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని చెరువుమాదారం మినీ స్టేడియం నిర్మించకుండా వదిలేయటం సరికాదన్నారు. వెంటనే నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నేలకొండపల్లి హాస్పిటల్‌ను వంద పడకల హాస్పిటల్‌గా మార్చాలని కోరారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ నెల 26న జరిగే జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం వీరబాబు, జిల్లా కమిటీ సభ్యులు శభాష్‌రెడ్డి, మండల కార్యదర్శి రాసాల నవీన్, కిషోర్, వెంకటేశ్వర్లు, విక్రమ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆ ఎంపీని అరెస్ట్ చేయాలి

నేలకొండపల్లి: లైంగిక వేధింపులకు పాల్పడ్డ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కె.వీ.రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. పతకాలు సాధించిన మహిళలపై లైంగిక వేధించటం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, సిరికొండ ఉమామహేశ్వరీ, కొప్పుల జానకి, కూచుపూడి శ్రీదేవి, మండడపు మురళీ, పి.పెరుమాళ్లు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం

ఖమ్మంసహకారనగర్: నగరంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో విజ్ఞాన్ విద్యానికేతన్ 1999–2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. జ్ఞాపకాలను నెమరువేసుకుని గురువులను సన్మానించారు. రవి నాయుడు, ధనాలకోట రవికుమార్, రాంప్రసాద్, చైతన్య, తిరుమలరావు వెంకట్‌చారి, ప్రేమ్‌చంద్, నరేష్, యల్లారావు, నజీర్, చంద్రశేఖర్, నరేష్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు నివాళి

నేలకొండపల్లి: మండలంలోని అప్పలనరసింహపురం మాజీ సర్పంచ్ దారమళ్ల లక్ష్మయ్య ఆదివారం మృతి చెందగా పలువురి ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. గ్రామానికి తొలి సర్పంచ్‌గాఆయన సేవలు కొనియాడారు. నివాళులర్పించిన వారిలో సర్పంచ్ గురవయ్య, మాజీ సర్పంచ్ మన్నె నగేష్ తదితరులు ఉన్నారు.

మాతృదినోత్సవ వేడుకలు

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలో ఆదివారం మాతృ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మాతృమూర్తులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. పలువురు మాట్లాడుతూ.. సృష్టికి మూలం అని అమ్మ గొప్పతనాన్ని కొనియాడారు.



మాతృమూర్తిని సన్మానిస్తున్న దృశ్యం

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151 ఖమ్మం-1 కె. సురేష్ - 90631 99777
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 మధిర వీరబాబు - 98498 64638
వైరా ఐ. రాందాస్ - 98898 81843 సత్తుపల్లి జి. బాబు - 79979 58225
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

జి. నర్సింహారెడ్డి - 97054 44181
ఎన్. శేషయ్య - 99121 99148
ఎస్.కె. పాషా - 97054 44182
పి. నందకుమార్ - 90102 99957
ఎన్. జయరాజు - 96528 68642